ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 16.08.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో క్రీడలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా విధానాన్ని ప్రవేశపెట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలాస్కా వేదికగా జరిగిన చర్చలు ఉక్రెయిన్-రష్యా వివాదాన్ని పరిష్కరించటంలో అంగీకారానికి రాలేకపోయాయి.
3. శ్రీకృష్ణ జన్మాష్టమిని ఈరోజు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
4. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

------------------------

**PM-KHELO POLICY**

దేశంలో క్రీడలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా విధానాన్ని ప్రవేశపెట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎర్రకోట వద్ద నిర్వహించిన ప్రధాన ఉత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. దేశంలో క్రీడా వ్యవస్థ సమగ్ర అభివృద్ధికి కృషి చేసేందుకు ఈ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఖేలో ఇండియా పథకం కింద ఖేలో ఇండియా యూత్ పోటీలు, ఖేలో ఇండియా యూనివర్సిటీ పోటీలు, ఖేలో ఇండియా శీతాకాల పోటీలు, ఖేలో ఇండియా పారా పోటీలతో సహా వివిధ స్థాయిల్లో, విభాగాల్లో అనేక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మోదీ

తెలిపారు. దేశాభివృద్ధిలో క్రీడల ప్రాముఖ్యతను ప్రధానమంత్రి ప్రస్తావించారు. పిల్లలు క్రీడలపై ఆసక్తి చూపితే అది దేశ భవిష్యత్తుకు చాలా శుభసూచకమని అన్నారు.

**SB PM MODI**

2036లో భారత్ వేసవి ఒలంపిక్స్ నిర్వహించాలని కోరుకుంటుందని, క్రీడాశక్తి కేంద్రంగా భారత్ అభివృద్ధి చెందేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. 2020 టోక్యో ఒలింపిక్స్ లో భారత్ రెండు రజతాలు, నాలుగు కాంస్యలు, ఒక స్వర్ణంతో సహా మొత్తం 7 పతకాలను సాధించిందని వివరించారు.

**NSD**

------------------------

**PM - DEMOGRAPHY MISSION**

దేశ జనాభాకు ముప్పు కలిగించే అక్రమ వలసలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యతిరేకించారు. అక్రమ వలసదారుల వల్ల కలిగే ప్రమాదాల నుండి దేశాన్ని రక్షించడానికి ఒక అత్యున్నత జనాభా మిషన్‌ను మోదీ ప్రకటించారు. ఇప్పుడు ఒక సవాలుగా మారిన ఈ ఆందోళన గురించి దేశాన్ని అప్రమత్తం చేయాలనుకుంటున్నట్లు ప్రధానమంత్రి చెప్పారు. దేశ జనాభా పెరుగుతోందని, అయితే ఈ సమయంలో కొత్త సంక్షోభానికి బీజాలు నాటుతున్నారని ఆయన అన్నారు. చొరబాటుదారులు దేశ యువత జీవనోపాధికి హాని కలిగిస్తున్నారని ప్రధానమంత్రి అన్నారు. వారు మన సోదరీమణులు, కుమార్తెలను లక్ష్యంగా చేసుకుంటున్నారని మోదీ అన్నారు. వారు ఆదివాసీలను తప్పుదారి పట్టిస్తు, వారి భూములను స్వాధీనం చేసుకుంటున్నారని అన్నారు. జనాభా మార్పుల వల్ల, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో తలెత్తే సవాళ్లను ప్రధానమంత్రి ఎత్తి చూపారు. సరిహద్దు ప్రాంతాలలో జనాభా మార్పులు జాతీయ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని మోదీ అన్నారు.

**SB PM MODI**

**NSD**

------------------------

**EARLY- TRUMP-PUTIN MEETING**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య. అలాస్కాలోని యాంకరేజ్‌లోని ఎల్మెండోర్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరంలో దాదాపు మూడు గంటల పాటు శాంతి చర్చలు జరిగాయి. కాగా సమావేశంలో ఉక్రెయిన్, రష్యా వివాద పరిష్కారానికి ఇరు దేశాలు అంగీకారానికి రాలేకపోయాయి. ఈ సమావేశం అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్ లో ఇరువురు నేతలు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ ..... సమావేశంలో ఉక్రెయిన్ వివాదంపై చర్చించినట్లు తెలిపారు. శాశ్వతమైన దీర్ఘకాలిక పరిష్కారం కోసం వివాదానికి గల ప్రాథమిక కారణాలను తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉక్రెయిన్, యూరోపియన్ దేశస్తులు శాంతి ప్రక్రియలు జోక్యం చేసుకోకూడదని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ వివాదాన్ని ముగించేందుకు తాను ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.... ఈ సమావేశం ఫలప్రదంగా సాగినట్లు పేర్కొన్నారు. చాలా అంశాలు చర్చకు వచ్చినట్లు తెలిపారు. అయితే కొన్ని విషయాల్లో ఇంకా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉందని అన్నారు. అమెరికా, రష్యా దేశాలకు భవిష్యత్తు పురోగతికి మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జలెన్ స్కీతో సహా, నాటో కూటమితో తాను త్వరలోనే సమావేశమవుతానని ట్రంప్ తెలిపారు. ఈ సమావేశంలో తుది ఒప్పంద మాత్రం కుదరలేదని స్పష్టం చేశారు.

**SB TRUMP**

**NSD**

-----------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------

**NHAI - FASTAG ANNUAL PASS**

దేశవ్యాప్తంగా ఉన్న 1 వెయ్యి 150 టోల్ ప్లాజాలలో 'FASTag వార్షిక పాస్' సౌకర్యాన్ని భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ NHAI విజయవంతంగా అమలు చేసింది. అమలు చేసిన మొదటి రోజు సాయంత్రం 7 గంటల వరకు సుమారు 1 లక్ష 40 వేల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నారని రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. టోల్ ప్లాజాలలో దాదాపు 1 లక్ష 40 వేల లావాదేవీలు నమోదయ్యాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. పాస్ వినియోగదారులకు ప్రయాణ సౌకర్యాన్ని అందించేందుకు ప్రతి టోల్ ప్లాజాలో NHAI అధికారులు, నోడల్ అధికారులను కూడా నియమించినట్లు మంత్రిత్వ శాఖ తెలియజేసింది. 3 వేల వన్-టైమ్ ఫీజు చెల్లింపు ద్వారా తరచుగా FASTag రీఛార్జ్ చేయవలసిన అవసరాన్ని తొలగించే లక్ష్యంతో FASTag వార్షిక పాస్ ప్రారంభించారు. ఈ పాస్ ఒక సంవత్సరం పాటు 200 టోల్ ప్లాజా క్రాసింగ్‌ల చెల్లుబాటును కలిగి ఉంటుంది. వాలిడ్ FASTag ఉన్న అన్ని వాణిజ్యేతర వాహనాలకు FASTag వార్షిక పాస్ వర్తిస్తుంది.

**NSD**

-----------------------

**JANMASHTAMI**

శ్రీకృష్ణుడి జన్మదినమైన  జన్మాష్టమిని ఈరోజు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. కృష్ణుడికి ప్రార్థనలు చేసేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివస్తున్నారు. ఉత్తరప్రదేశ్లోని మధురానంద్ వృంధావన్ శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు జరిపేందుకు ముస్తాబయింది. శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధురాలో బాంకి బిహారి ఆలయం, ప్రేమ్ మందిర్, ఇస్కాన్ ఆలయం, శ్రీకృష్ణ జన్మభూమి ఆలయంతో సహా వేలాది దేవాలయాలను అద్భుతంగా అలంకరించారు.

**NSD**

------------------------

**Prez janmashtami**

ఈరోజు శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా దేశ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ఆనందం ఉత్సాహంతో నిండిన పండుగ అని రాష్ట్రపతి తన సందేశంలో అభివర్ణించారు. భగవాన్ శ్రీ కృష్ణుడి జీవితం, బోధనలు ప్రజలను స్వీయ-అభివృద్ధి వైపు ప్రేరేపిస్తాయని పేర్కొన్నారు. భగవాన్ శ్రీ కృష్ణుడు ధర్మ మార్గాన్ని అనుసరించడం ద్వారా అంతిమ సత్యాన్ని సాధించడం గురించి మానవాళికి జ్ఞానోదయం చేసారని అన్నారు . ప్రతి ఒక్కరు శ్రీ కృష్ణుడి బోధనలను అనుసరిస్తూ సమాజాన్ని దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని కోరారు.

**NSD**

------------------------

**Prez at home**

నిన్న 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో ఎట్-హోమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, లోకసభ స్పీకర్ ఓం బిర్లా, భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ , కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జె.పి. నడ్డా, డాక్టర్ ఎస్. జైశంకర్, పియూష్ గోయల్, మనోహర్ లాల్, అనుప్రియ పటేల్, అర్జున్ రామ్ మేఘువాల్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

**NSD**

------------------------

**EXPORT- IMPORT GROWTH**

దేశ వస్తువుల ఎగుమతులు జూలై నెలలో మెరుగైన పనితీరును కనబరిచాయి. వార్షిక

ప్రాతిపదికన దాదాపు 7.3 శాతం పెరిగి 37.24 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. వస్తువుల ఎగుమతుల వృద్ధికి ప్రధాన చోదకాలు ఇంజనీరింగ్ వస్తువులు, రత్నాలు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, సేంద్రీయ రసాయనాలు ఉన్నాయని వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగుమతులు 2024 జులై లో 2.81 బిలియన్ డాలర్ల నుండి గత నెలలో 3.77 బిలియన్ డాలర్లకు పెరిగి 34 శాతానికి చేరుకున్నాయి. కాగా జులైలో వస్తువుల వాణిజ్య లోటు ఎనిమిది నెలల గరిష్ట స్థాయి 27.35 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జులై వరకు వస్తువుల ఎగుమతులు 149.20 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 244.01 బిలియన్ డాలర్లు పెరిగాయి.

**NSD**

------------------------

**South Korea india visit**

దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యాన్ భారత్ లో రెండు రోజుల పర్యటన నిమిత్తం నిన్న రాత్రి న్యూఢిల్లీ చేరుకున్నారు. తన పర్యటన సందర్భంగా విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అనేక కీలక కార్యక్రమాల్లో  కూడా పాల్గొంటారు. భారత్, దక్షిణ కొరియా దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఇరువురు నాయకులు చర్చలు జరుపుతారని భావిస్తున్నారు. సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, వాణిజ్యం , సముద్ర భద్రత వంటి రంగాలలో  భారత్, దక్షిణ కొరియా మధ్య వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేయడంపై ఈ పర్యటన దృష్టి సారిస్తుంది.ఆసియాతో, ముఖ్యంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ చేస్తున్న ప్రయత్నాలకు చో హ్యాన్ పర్యటన దోహదపడుతుంది. కాగా గతంలో 2015 నుండి 2017 వరకు భారతదేశ రాయబారిగా కూడా cho hyun సేవలందించారు.

**NSD**

------------------------

## IMD WEATHER

కొంకణ్, గోవాలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అస్సాం, మేఘాలయ, ఉత్తరాఖండ్, మధ్య మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ మధ్యప్రదేశ్, గుజరాత్ ప్రాంతాలలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఛత్తీస్‌గఢ్, కోస్తా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మాహే, మరాఠ్వాడాలలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, సౌరాష్ట్ర, విదర్భ, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలో కూడా ఇలాంటి పరిస్థితులు ఉండే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

-----------------------

## PREZ- AT HOME

President Droupadi Murmu hosted At-Home reception at Rashtrapati Bhavan this evening on the occasion of 79th Independence Day. Prime Minister Narendra Modi, former President Ram Nath Kovind, Lok Sabha Speaker Om Birla and Chief Justice of India B R Gavai were present on the occasion. Besides, the event was also attended by Union Ministers including Rajnath Singh, J P Nadda, Dr S Jaishankar, Piyush Goyal and Manohar Lal, Anupriya Patel and Arjun Ram Meghwal along with other eminent dignitaries.

## PREZ - JANMASHTAMI

President Droupadi Murmu has extended warm greetings and wished Indians living in the country and abroad on the occasion of Shri Krishna Janmashtami. In her message on the eve of Janmashtami, the President called it a festival filled with joy and enthusiasm. She said that the life and teachings of Bhagwan Shri Krishna inspires people towards self-development and self-realisation. She added that Bhagwan Shri Krishna

enlightened humanity about attainment of ultimate truth by following the path of Dharma. President Murmu highlighted that the festival inspires people to adopt eternal values embodied by Yogeshwar Shri Krishna. She urged everyone to take a pledge to follow the teachings of Bhagwan Shri Krishna and make the society and nation stronger.

**SOUTH KOREA-INDIA VISIT**

South Korea's Foreign Minister Cho Hyun arrives in New Delhi tonight on his maiden two day visit to India during which he is scheduled to attend a number of key engagements besides holding bilateral discussions with External Affairs Minister (EAM) Dr. S Jaishankar. During his visit, the two nations will discuss ways to boost exchanges and cooperation. The visit is expected to focus on strengthening strategic cooperation between India and South Korea in areas such as: semiconductors, green hydrogen, trade and maritime security. Cho Hyun’s visit is part of India’s efforts to boost its engagement with Asia, particularly in the Indo-Pacific region. He was previously India’s ambassador from 2015 to 2017 and has expertise in multilateral diplomacy. Cho Hyun recently spoke with Dr. Jaishankar, discussing deepening bilateral ties between the two countries. Earlier on July 28, in a post on social media, Dr. Jaishankar had conveyed his best wishes to the South Korean counterpart for a successful tenure.

**JANMASHTAMI**

Festival of Janmashtami, which marks the birth of Lord Krishna, is being celebrated across the country today. Devotees throng to the temples to offer prayers to Lord Krishna. Mathuraand Vrindavan in Uttar Pradesh is fully geared to celebrate the birth of LordKrishna. Thousands of temples including Banke Bihari Temple, Prem Mandir,Iskcon Temple and Shri Krishna Janm Bhumi Temple have been tastefully decorated in Mathura, the birth place of Lord Krishna.

**NHAI - FASTAG ANNUAL PASS**

The National Highways Authority of India (NHAI) has successfully implemented the ‘FASTag Annual Pass’ facility from today at around 1 thousand 150 Toll Plazas across the country. According to the Road Transport and Highways Ministry, around 1 lakh 40 thousand users have

purchased and activated the annual pass till 7 PM on the first day of implementation. It added that almost 1 lakh 40 thousand transactions were recorded on toll plazas. The Ministry further informed that NHAI officials and Nodal officers have also been appointed on each toll plaza to ensure a smooth travel experience for the pass users.

The FASTag Annual Pass has been launched with the aim to eliminate the need to frequently recharge FASTag through a one-time fee payment of 3 thousand. The pass carries validity of one year or 200 toll plaza crossings. The FASTag Annual Pass is applicable for all non-commercial vehicles with a valid FASTag.

**EXPORT- IMPORT GROWTH**

India's merchandise exports showed a strong performance in July, registering an increase of around 7.3 per cent to 37.24 billion dollars on an annual basis. According to provisional data by the Ministry of Commerce and Industry, major drivers of goods exports growth were engineering goods, gems and jewellery, electronics, pharmaceuticals and organic and inorganic chemicals. Among these, electronic goods exports increased around 34 per cent from 2.81 billion dollars in July 2024 to 3.77 billion dollars last month. However, the merchandise trade deficit increased to an eight-month high of 27.35 billion dollars in July. This was due to sharp rise of 8.6 per cent in imports which stood at 64.59 billion dollars during the month. According to the estimates, in the April to July period of current financial year, merchandise exports increased to 149.20 billion dollars, while imports rose 244.01 billion dollars. The total exports of goods and services during the same period is estimated at 277.63 billion dollars, registering a growth of 5.23 per cent as compared to corresponding figure last year.

**EARLY- TRUMP-PUTIN MEETING**

The talks between Russian President Vladimir Putin and US President Donald Trump in Alaska did not reach an agreement to resolve Ukraine-Russia conflict. The peace talks were held a nearly three-hour at the Elmendorf-Richardson military base in Anchorage, Alaska. Addressing the joint conference after the meeting, Russian President Vladimir Putin said the central issue of their discussion was the Ukraine conflict. Putin said he

is sincerely interested in putting an end to the conflict and he described it as a tragedy. He said Russia needs to eliminate the "primary causes" of the conflict and warned Ukraine and Europe must not sabotage talks. The Russian President said it was time to move from confrontation to dialogue, and called the meeting a long overdue. Speaking at the press conference, Mr Trump said called the meeting 'extremely productive' and added that some things are still to be decided. He said US and Russia have a "very good chance" of further progress. US President further added that he will call NATO allies and others, including Ukraine's Zelensky. He said a deal is ultimately up to them and they will have to agree. He further clarified that there is no deal until there's a deal. The joint press conference, however, lasted only a few minutes. Trump and Putin each spoke for a few minutes to reporters and took no questions.

**PM-KHELO POLICY**

Prime Minister Narendra Modi said the central government has introduced the Khelo India policy to promote sports in the country. Addressing the Nation from the Ramparts of the Red Fort on the 79th Independence Day, Prime Minister Modi said the policy was introduced, so that efforts could be made for the all-round development of the sports ecosystem in the country. Mr Modi added that under the Khelo India policy, several multi-sport competitions are conducting at various levels and categories, including the Khelo India Youth Games, Khelo India University Games, Khelo India Winter Games, and Khelo India Para Games. Prime Minister Narendra Modi also emphasised the importance of sports in development and expressed joy over parents of this generation who encourage their children to take up a sport. He said if children take an interest in sports, it is a very auspicious sign for the future of the country. India aspires to host the Summer Olympics in 2036, which would be a significant step toward becoming a sporting powerhouse. Several young, talented athletes and veterans have received the best services and equipment to assist them in achieving an Olympic medal under the Target Olympic Podium Scheme (TOPS), which was introduced in 2014. With seven medals—two silver, four bronze, and one gold—India achieved its highest medal total in the 2020 Tokyo Olympics. India took six medals in the 2024 Summer Olympics in Paris, including five bronze and one silver.

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast very heavy to extremely heavy rainfall over Konkan and Goa today. The Met Department also predicted heavy to very heavy rainfall over Assam, Meghalaya, Uttarakhand, Madhya Maharashtra, Telangana, West Madhya Pradesh and Gujarat Region. Heavy rainfall is also expected over Arunachal Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura, Chhattisgarh, Coastal Andhra Pradesh, Karnataka, Kerala, Mahe, and Marathwada.

Similar conditions are likely to prevail over East Madhya Pradesh, East Rajasthan, Haryana, Chandigarh , Himachal Pradesh, Punjab, Saurashtra, Vidarbha and West Uttar Pradesh. The IMD also forecast thunderstorms with gusty winds and lightning over Andaman and Nicobar Islands today. In National Capital Delhi, heavy rainfall is likely to prevail during the day.